# కోటి దండాలు...దూడేల మల్లన్న..!

-దూడేల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా



2లో..



జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

గురువారం 23, జనవరి 2025 పేజీలు 10

# హన్మకొండలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన



7లో..

హన్మకొండ జిల్లా ప్రతినిధి: జనవరి 22, ప్రజా జ్యోతి. హన్మకొండ జిల్లాలో ప్రతిపాదిత వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి నేడు స్థల పరిశీలన జరిగింది. వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో ఈ పరిశీలన జరిగింది. ఈ హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే అనుమతిని మంజూరు చేసింది. హన్మకొండ 57వ డివిజన్‌లోని ఐటిడీఏ కార్యాలయ ఆవరణలో ఈ స్థలాన్ని అధికారులతో కలిసి వారు పరిశీలించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హసన్ పర్తి,జనవరి–22(ప్రజాజ్యోతి): విలీన గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్, గుండ్ల సింగారం,1వ డివిజన్ లోని పెగడపల్లి, ముచర్ల, పలివెల్పుల గ్రామాలలో 3 కోట్ల 31లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో సీసీ రోడ్ లు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

9లో..



# అర్హులందరికీ ఇందిరమ్మ పథకాలు వర్తింపజేయాలి

**– బిజెపి మండల అధ్యక్షుడు రామెళ్ల.రాజశేఖర్**

**వెంకటాపురం జనవరి 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని18 గ్రామపంచాయతీలలో జరుగుతున్నటువంటి ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను అర్హులందరికీ అందించాలని బిజెపి మండల అధ్యక్షుడు రామెళ్ల.రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం వెంకటాపురం తహసిల్దార్ లక్ష్మీ రాజయ్యకు మెమోరండం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత అధికార పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు పరచకపోగా మళ్లీ ఇప్పుడు గ్రామ సభల పేరుతో పేద ప్రజలను



గందరగోళానికి గురి చేస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా మిగతా పథకాలలో ప్రతి ఒక్కరికి గుర్తింపు పత్రాలు ఇవ్వాలని,అప్పుడే అది ప్రజా పాలన అవుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ప్రధానమంత్రి ఆవాస యోజన,నేటి మోడీ ఆవాస్ యోజన కింద కేంద్రం వాటా ఉందని తెలిపారు.ప్రజా పాలన గ్రామసభలలో అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాకుండా పేద ప్రజలందరూ అర్హులయ్యే విధంగా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.బెస్తగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం జరిగినటువంటి గ్రామ సభలో అర్హులను కాకుండా అనర్హులను లబ్ధిదారులుగా ప్రకటించడాన్ని బిజెపి పార్టీ మండల కమిటీ తరఫున తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ పంచాయతీలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి అంతా నాఇష్టం అనే విధంగా వ్యవహరించడంతో పంచాయతీ గ్రామాలలో గందరగోళ పరిస్థితి నెలకొందని తెలిపారు.ప్రభుత్వం స్థానికులైనటువంటి ఐదుగురు సభ్యులతో ఇందిరమ్మ కమిటీని ఏర్పాటు చేయగా కమిటీకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆయన సొంత నిర్ణయాలతో ఒక్కడే సర్వే నిర్వహించడంతో నిరుపేదలకు అన్యాయం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అవసరమైతే బెస్తగూడెం గ్రామపంచాయతీలో మళ్లీ రీ సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీపతి,యువ మోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్,కుంజ నరేందర్,కంపెళ్ళ రవీందర్,రామెళ్ళ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యం







డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి.

**రాయపర్తి, జనవరి 22, ప్రజా జ్యోతి:** అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ పొలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిఎం సివిల్ సప్లై అధికారి సంధ్యారాణి అన్నారు .బుధవారం మండలంలోని ఏకే తండాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన నాలుగు పథకాలను పై గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె పాల్గొని మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి కార్యక్రమాల కోసం ఈనెల 26 రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేయనున్నదని అన్నారు. ఈ పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారందరి నుండి అర్హుల జాబితాను తయారుచేసి అసలైన లబ్ధిదారులకే పథకాలను కేటాయించడం జరుగుతుందని అన్నారు. దీనిలో ప్రజలకు ఎలాంటి అపోహలు ఇవ్వవద్దన్నారు. మండలంలోని నీకే తండా సూర్య తండా బాలాజీ తండా గ్రామాలలో కూడా గ్రామ సభలు నిర్వహించారు. ఇట్టి సభలకు ప్రజలు తండోపతండాలుగా వచ్చి దరఖాస్తులను అందజేయడం జరిగింది. ఓకే తండాలో ఇందిర మహిళలకు 88 రేషన్ కార్డులకు 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అలాగే సూర్య తండాలో 450 ఇందిర మహిళ నిమిత్తం రేషన్ కార్డు 196 రైతుకు 13 దరఖాస్తులు అందాయని అన్నారు. బాలాజీ తండాలో ఇందిర మహిళలకు 69 దరఖాస్తులు రేషన్ కార్డులకు 32 దరఖాస్తులు ఆత్మీయ భరోసాకు ఏడు దరఖాస్తులు ఉన్నాయని స్పెషల్ ఆఫీసర్ సుధారాణి తెలిపారు. ప్రతి ఒక్కరు అర్హత కలిగి ఉన్న వారందరికీ లబ్ధి చేకూరుతుందని ఎవరు కూడా ఇబ్బందులు పడవలసిన అవసరం లేదని ఇందులో పైరవీలకు ఏలాంటి తావు లేదని తెలిపారు. ఈ గ్రామ సభలో తాసిల్దార్ శ్రీనివాస్ ఏపీవో కుమార్ ఏఈఓ రాజేష్ పంచాయతి సెక్రటరీ శీను రాజబాబు ఫీల్డ్ అసిస్టెంట్ల తీరం జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణతదితరులు పాల్గొన్నారు

# మ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తోకల.శివ

**కృష్ణ మాదిగను అవమానించిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి**

**వెంకటాపురం జనవరి 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎస్సీవర్గీకరణ అమలు చేయాలని మంద.కృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తుంటే పసువుల.రామ్మూర్తి అనే వ్యక్తి ప్రజలను రెచ్చగొట్టే విధంగా మందకృష్ణ మాదిగను కించపరిచే విధంగా,అవమానకరంగా మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వర్గీకరణకు మద్దతుగా మాట్లాడే మేధావులను,కుల సంఘాల నాయకులను,ఇతర వర్గాల ప్రజలను దేశం నుండి బహిష్కరించాలని మాట్లాడిన మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పసువుల.రామ్మూర్తి పై చట్టపరంగా చర్యలను తీసుకోవాలని, రాజ్యాంగాన్ని వ్యతిరేకించే వాళ్లకు ఈ దేశంలో ఉండే అర్హత లేదని అసభ్యంగా రెచ్చగొట్టే మాటలు మాట్లాడినందుకు వెంటనే అతనిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని బుధవారం వెంకటాపురం పోలీస్ స్టేషన్లో ఎస్సై కొప్పుల.తిరుపతి రావుకు ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి నాయకులు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంఎస్పి ఉపాధ్యక్షులు వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల సాంబశివరావు మాదిగ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు యాసం మహేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి వేల్పుల మనోజ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి గుద్దేటి చంటి మాదిగ,సీనియర్ నాయకులు కోగిల మల్లికార్జున్ మాదిగ, నాగేశ్వరరావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**రాయపర్తి, జనవరి 22, ప్రజా జ్యోతి** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన ఎర్పుల వెంకటయ్య భార్య ఎర్పుల ఎల్లమ్మ గత కొద్దిరోజుల క్రితం మరణించగా, వారి సంవత్సరికం సందర్భంగా వారి కి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏ లమంచ శ్రీనివాస్ రెడ్డి పాక్స్ డైరెక్టర్ గబ్బేట లక్ష్మి యాకయ్య, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, అశ్రఫ్ పాషా, చిర్ర దర్గయ్య, గాడిపెల్లి రాములు, సంకినేని ఎల్లస్వామి, గాడిపెల్లి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# యాదవ్..లు రాజకీయంగా ఎదగాలి..!

**–ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**



**సంగెం,(ప్రజాజ్యోతి):** గొల్లకురుమలు,రాజకీయంగా ఎదగాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు.బుదవారం రోజున గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జి.ఎం.పి.ఎస్.వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడినారు.అనంతరం క్యాలెండర్ ను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య,జిల్లా కార్యదర్శి పరికి మధుకర్,జిల్లా ఉపాధ్యక్షులు కావటి సారయ్య,సహాయ కార్యదర్శి చందు మల్లేష్,జిల్లా కమిటీ సభ్యులు జక్క రవి,పులిపాటి శ్రీనివాస్,కుండే లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# కోటి దండాలు...దూడేల మల్లన్న..!

**– దూడేల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా**

**పర్వతగిరి(సంగెం),(ప్రజాజ్యోతి):** మండలంలోని గోపనపల్లి గ్రామంలోని శ్రీ దూడేల మల్లికార్జునస్వామిని బుధవారం రోజున వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లడ్డు ప్రసాదం అందించి,శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఆలయ చైర్మన్ రాధిక-రాజు ను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో గుండా రాజేంద్రప్రసాద్, అశోక్, మొహబూబ్ పాషా,ఒగ్గు పూజారులు తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడం కొరకే గ్రామ సభలు

**ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే జీఎస్సార్**

**టేకుమట్ల జనవరి 21 ప్రజాజ్యోతి న్యూస్**

భివృద్ధి,సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరంగ్రామ సభలల్లోఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రజాపాలన, కులగణన సర్వేలో భాగంగా సేకరించిన ఫిర్యాదులతో పాటు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సిబ్బంది ఇంటింటికి వెళ్లి అర్హులైన వారి వివరాలను సేకరించి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఎంపిక చేయబడిన లబ్ధిదారుల వివరాలను గ్రామసభలలో ప్రజల సమక్షంలో చదివి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియ అని అర్హత



ఉన్నప్పటికీ పథకంలో పేరు లేని వారు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ అమలులో భాగంగా అర్హులైన వారందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములకు రైతు భరోసా వర్తించదని, సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో పనస అనిత,వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కటంగూరి రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,వైనాల రవీందర్,కత్తి సంపత్, దొంతుల శ్రీనివాస్,బంధ శ్రీకాంత్,గట్టయ్య,పెరుమాండ్ల క్రాంతి గౌడ్,వంగ నరేష్,కొలుగూరి అనిల్,వందుగ శ్రీను, కోరే చందు, లక్ష్మినారాయణ,రమేష్, రాజు,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి

**పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్**

**ఐనవోలు జనవరి 22 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నెలు క్రాస్, సత్యం గార్డెన్ సమీపంలో పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ ఐనవోలు ఎస్సై శ్రీనివాస్, రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజగోపాల్ మాట్లాడుతూ.... ప్రయాణికులు హెల్మెట్ ధరించి వాహనం నడపాలి. వెహికల్ కు ఇన్సూరెన్స్ ,డ్రైవింగ్ లైసెన్స్ పొల్యూషన్ అన్ని కాగితాలు ఉంటేనే బండి రోడ్డుపై నడపాలని అన్నారు. తాగి వాహనాలు నడపవద్దని ప్రయాణికులను కోరారు.




మందు తాగి వాహనాలు డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగి జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఈ అవగాహన సదస్సులో ప్రయాణికుల కు కోరారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ స్టాఫ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఉపాధ్యాయుల సంక్షేమమే పీఆర్ టీయు విధానం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీఆర్టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి**

**తొర్రూరు, జనవరి 22 ( ప్రజా జ్యోతి ):** వరంగల్ నల్గొండ ఖమ్మం నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని పీఆర్టీయూ అభ్యర్థి పింగిళి శ్రీపాల్రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయం గా ముందుకు వెళ్తున్నామని ఆయన తెలిపారు.మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మంగళవారం రాత్రి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల న్నారు. ఐదు డీఏ బకాయిలను ఇప్పించే బాధ్యత తమదని, సీపీఎస్ రద్దు, 317జీవోపై సుదీర్ఘ పో రాటం చేయడంతో నేడు బదిలీలు కొనసాగుతున్నా యన్నారు. పీ ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, తొర్రూరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జినుగ విష్ణు రెడ్డి,పులి ముత్తిలింగం



మరియు వివిధ మండలాల బాధ్యులు గంగిశెట్టి రమేష్, వెలిదే సురేష్ కుమార్, కె.నర్సింహారెడ్డి, జీ. శ్రీనివాసరెడ్డి, ఎర్ర పూర్ణ చందర్, కొండ సంజీవ, రాగి చంద్ర శేఖర్, పెరుమాండ్ల రమేష్ నాయకులు దుబ్బాక శ్రీధర్, మద్ది లింగమూర్తి, ధరావత్ శంకర్, ఏ జయపాల్ రెడ్డి ,చీకటి వెంకన్న , యస్.ప్రభాకర్ రెడ్డి, కోలూరు అశోక్, గునిగంటి శ్రీనివాస్, ఎం.డీ యాకుబ్ అలీ, ద్గా హుస్సేన్,యాకుబ్ పాషా, గుర్రం వెంకన్న, యాకమల్లయ్య , కొత్త చంద్ర శేఖర్ , రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో కాంగ్రెస్ నాయకులు

**౹-విధులు నిర్వహిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని**

**బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**మహాముత్తారం,జనవరి 22. ప్రజాజ్యోతి**

బుధవారం జరిగిన మహాముత్తారం గ్రామ సభలో కాంగ్రెస్ నాయకులు స్టేజి పైన అధికారులతో కూర్చోవడం విడ్డూరమని బిఆర్ఎస్ మండల నాయకులు అన్నారు.బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామ సభ అధ్యక్షులు గ్రామ ప్రత్యేక అధికారి మరియు మండలం ప్రత్యేక అధికారిగా ఉండి అన్ని తెలిసి కాంగ్రెస్ నాయకులను స్టేజి పైన కూర్చో పెట్టుకోవడం దీనికి సంకేతమని విమర్శించారు. ఈలాంటి అధికారిపైన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా బుధవారం పెట్టిన గ్రామ సభలో లబ్ధిదారుల లిస్టులో పేరు లేని వారిని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్పారు.కానీ ప్రజా పాలనలో ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు అన్ని కంప్యూటర్ లో నమోదు చేశామని ఇదివరకు ప్రభుత్వం చెప్పింది అయినా మళ్లీ దరఖాస్తు చేసుకోండని చెప్పడం వెనుక దురుద్దేశం ఏమిటని విమర్శించారు. మళ్లీ ప్రజలను మోసం చేసి ఇది అంత కూడా లోకల్ బాడీ ఎన్నికల కోసమే చేస్తున్నారని మండి పడ్డారు. చాలామంది నిరుపేదలకు కూడా సర్వే లిస్టులో పేరు లేకపోవడం దారుణం కొంతమంది అనర్హులకు కూడా లిస్టులో పేరు ఉండడం చూస్తుంటే ఇది అంతా కూడా కాంగ్రెస్ నాయకులే చేస్తున్నట్టు కనబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాజిరెడ్డి మార్క రాము గౌడ్ శ్రీపతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడి మృతి

**మొగుళ్లపల్లి జనవరి 22 ప్రజాజ్యోతి :**తాటి చెట్టుపై నుండి పడి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన ఇస్సిపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ బి అశోక్ కథనం ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామానికి చెందిన గాజుల మొగిలి గౌడ్ 52 అనే గీతా కార్మికుడు వృత్తి రీత్యా రోజు మాదిరిగానే మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో కల్లు తీయడానికి తాటి చెట్టు పైకి ఎక్కుతుండగా సగం వరకు తాటి చెట్టు పైకి ఎక్కేసరికి స్పృహ తప్పిపోయి కిందపడగా..అక్కడే అందుబాటులో ఉన్న తన కుమారుడు బత్తిని శ్రీధర్ పరకాలలోని ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా..చెట్టుపై నుండి పడడంతో తలకు మరియు ఇతర శరీర అవయవాలకు బలమైన దెబ్బలు తగిలి గాజుల మొగిలి గౌడ్ చనిపోయినట్లు డాక్టర్లు తెలిపినట్లు భార్య భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు.



**-మృతిని అంత్యక్రియలలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్**

గాజుల మొగిలి గౌడ్ అంత్యక్రియలు బుధవారం ఇస్సిపేటలో ఘనంగా జరిగాయి. కాగా చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ ఆయన అంత్యక్రియలలో పాల్గొన్నారు. కడు పేదరికంలో పుట్టి గీతా వృత్తినే నమ్ముకొని కుటుంబ పోషణను వెల్లదీస్తున్న గాజుల మొగిలి గౌడ్ తాటి చెట్టుపై నుండి పడి మరణించడంతో ఆ కుటుంబం వీధిన పడ్డట్లయింది, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గాజుల మొగిలి గౌడ్ కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. గాజుల మొగిలి గౌడ్ అంత్యక్రియలలో గ్రామంలోని ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడలతో దేహ దారుఢ్యం మనోవికాసం పెరుగుతుంది

**– కలాం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి సర్వర్ అహ్మద్ పెండ్యాల సలేంద్రం**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):** సూక్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మనో వికాసానికి దోహదప డతాయని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం అన్నారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భా%శీ%గా నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీల్లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లక్ష్మీదేవిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్,సీనియర్ ఉపాధ్యాయులు బండి సురేష్,సుధాకర్,శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమూర్తి, పద్మ, స్వర్ణలత తో పాటు పాటు ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు.అలాగే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాల్లో వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ దీప్తిని, అందుకు సహకరిస్తున్న స్కూల్ ప్రొటెక్షన్ కమిటీని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండ్ల కృష్ణమూర్తి,రామకృష్ణ, ఉపాధ్యాయురాలు పద్మ స్వర్ణలత,సోనాలిక శ్రీ, సబార్డినేట్ కొత్తపెల్లి ఆనందం,స్కావెంజర్ ప్రమీల,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష డప్పులు వేయి గొంతుకలను విజయవంతం చేయండి

**మరిపెడ,జనవరి22(ప్రజాజ్యోతి)**

ఎమ్మార్పీఎస్ మరిపెడ మండల అధ్యక్షులు ఐనాల వెంకన్న అధ్యక్షతన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డులో సీతారాంపురం కాలనీలో లక్ష డప్పులు వేల గొంతుకులను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మరిపెడ,చిన్న గూడూరు,మండలాల ఇన్చార్జి పోలేపాక ఎల్లయ్య మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ,లు హాజరై మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుకులను విజయవంతం చేయడం కోసం ఆయా గ్రామాల నుంచి మాదిగలు మాదిగ ఉపకులలు అత్యధికంగా హాజరై మనకు రావాల్సిన వాటాను మనం దక్కించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది సామాజిక న్యాయం కేవలం ఎమ్మార్పీఎస్ తోనే సాధ్యం వర్గీకరణ ద్వారానే మాదిగ మాదిగ ఉపకులలకు ఉద్యోగ అవకాశాలు అందుతాయి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమానికి మాదిగలు మాదిగ ఉపకులలు ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దూడపాకవెంకన్నమాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఇరుగు రవి మాదిగ,ఎం ఎస్ పి మండల



అధ్యక్షులు కంచనపల్లి దయాకర్ మాదిగ,ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి జినక స్వామి మాదిగ,భాషీపాంగు వెంకటేశ్వర్లు మాదిగ,మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు చింత వెంకన్న మాదిగ,ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ఇన్చార్జి వడ్లకొండ ప్రసాద్ మాదిగ,జినక ముత్తయ్య మాదిగ,గుగ్గిల ఉప్పలయ్య మాదిగ,హనుమకొండ రంగన్న మాదిగ,సోమవరపు రమేష్ మాదిగ, జినక లచ్చయ్య మాదిగ,జినక రమేష్ మాదిగ,తుడుం శ్రీనివాస్ మాదిగ,బైండ్ల,అనంతగిరి గురవయ్య, బైండ్ల , అనంతగిరి రవి,దారెల్లే విక్రమ్ మాదిగ,జినక అశోక్ మాదిగ,జినక సతీష్ మాదిగ,చెరుకుపల్లి సురేష్ మాదిగ,గడ్డం మల్సూర్ మాదిగ,జినక చింటూ మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

## రాజు పేటలో గ్రామ సభకు పోటెత్తిన జనం

**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం లోని రాజు పేట గ్రామపంచాయితీ నిర్వహించిన గ్రామ సభ కు పంచాయితీ పరిధిలోని ప్రజలు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సంక్షేమ పథకాలు కోసం దరఖాస్తు చేసుకున్నారు.రాజుపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామ సభకు ప్రజలు పోటెత్తారు ఈ కార్య క్రమానికి డిప్యూటీ తహశీల్దార్, అగ్రికల్చర్ అధికారిణి, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు , పంచాయితీ సిబ్బంది తదితరుల సహాయ సహకారాలతో కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డు తదిర సంక్షేమ పథకాలు రాని వారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అని తెలియచేశారు. ప్రజల్లో కొంతమంది ఈ పథకాలు నిజమైన పేద



వారికి దక్కే అవకాశం లేదని అన్నారు. సెంటు భూమి లేని వారికి అంటూనే దానికి ఉపాధి హామీ పథకం లో పని చేసే వారికి మాత్రమే అంటూ ఒక చిన్న చిక్కు ముడి పెట్టీ పేదోళ్లకు అన్యాయం చేశారు అని అభిప్రాయ పడ్డారు. మరి కొంతమంది ఇందిరమ్మ ఇండ్ల విషయంలో అసంతృప్తి వ్యక్తం చేసారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు గల్లంతు

**బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపర్తి ,జనవరి 22 ,ప్రజా జ్యోతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డిపాజిట్లు గల్లంతు అయితాయని బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు విఫలమైందన్నారు. రానుండే ఎన్నికల్లో గుణపాఠం తప్పదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని స్థానాలకు తమ పోటీ చేస్తామని విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాయపర్తి మండల కేంద్రంలోని భాజపా మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు రంగురామ్ గౌడ్ ,అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వరరావు ,మండల ప్రధాన కార్యదర్శి బూరుగు



నవీన్ గౌడ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ ,మండల అధ్యక్షులు సుమన్ ,బిజెపి మండల నాయకులు స్టూడియో సురేష్ జక్కుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రాంచెంద్ర రెడ్డి

**టేకుమట్ల జనవరి 22 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని దుబ్యాల గ్రామంలో బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ దుగ్యాల రాంచందర్ రావు వారి అమ్మమ్మ బిల్లకంటి రమణమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదువు రామచంద్రారెడ్డి మృతురాలి దశదినకర్మలో పాల్గొని వారికి నివాళులు అర్పించారు, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజుగౌడ్,మధుకర్,శ్యామ్,మాధవ రావు,గుండెబోయిన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు జారీ నిరంతర ప్రక్రియ

**ములుగు జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ నాగేంద్ర బాబు**

**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న 4 సంక్షేమ పథకాలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసాఈ నాలుగు సంక్షేమ పథకాల కొరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభ నిర్వహించి అర్హులు ఎవరు అనే అంశంపై పరిశీలన లిస్టులో ఏ



ఒక్క పథకం కు అయినా అర్హులు అయినా కూడ పేరు రాలేదు అని చింతించాల్సిన అవసరం లేదు పేరు రానివారు మరల అప్లికేషన్ చేసుకునే విధంగా అవకాశం ఉంది అని ములుగు జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు అన్నారు. ఈ నాలుగు సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుందితరవాత రోజుల్లో అర్హులు అయినా కూడా మళ్లీ అప్లికేషన్ చేసుకోవచ్చు గత ప్రభుత్వంలో కుటుంబ పాలనా చేసిన బీఆర్ఎస్ నాయకుల దుష్ప్రచారం ఎవరు నమ్మొద్దు. సంక్షేమ పథకానికి అర్హులు ఎవరు ఉన్నా పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది కనుక ఎవరు బాధపడకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోర్డినేటర్ నాగేంద్ర బాబు కోరారు.

## పాలకుర్తిలో సే నోటు డ్రగ్స్ కార్యక్రమం విజయవంతం



**పాలకుర్తి జనవరి 22( ప్రజా జ్యోతి )** కాంగ్రెస్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల ,డ్రగ్స్ సమస్యలపై సమాజానికి అవగాహన కల్పించాలని మండల కేంద్రంలో మంగళవారం సే నో టు డ్రగ్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం యువత జీవితాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని నాశనం చేస్తుందని, యువత తమ జీవితం, భవిష్యత్తు పట్ల బాధ్యత కలిగి ఉండాలని, డ్రగ్స్ యువత పూర్తిగా నివారించాలని తెలిపారు. విద్యార్థులు, యువత డ్రగ్స్‌ను పూర్తిగా నిరాకరించాలి నినాదం శాసనసభ్యురాలు నేతృత్వంలో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, మండల అధ్యక్షులు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు, వివిధ మండల యువజన అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.







# చల్లా పరామర్శ

## – మృతుల కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని మొండ్రాయి గ్రామ బిఆర్ఎస్ నాయకులు,యాదవ సంఘం అధ్యక్షులు చెవ్వ రవీందర్ యాదవ్ తండ్రి చెవ్వ చిన్న స్వామి ఇటీవలే మృతిచెందగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు పోచమ్మతండా గ్రామం: మండలంలోని పోచమ్మతండా గ్రామ శివారులోని మహారాజ్ తండాలో ఇటీవలే వివిధ కారణాలతో మృతిచెందిన బానోతు తిరుపతి,బానోతు జేత్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించి అధైర్యపడద్దు అండగా ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,మాజీ జెడ్పిటీసీ గూడా సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి కక్కర్ల సధనందం గౌడ్,జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు పులుగు సాగర్ రెడ్డి,పల్లర్గూడా మాజీ సర్పంచ్ కక్కేర్ల కుమారస్వామీ గౌడ్,నాయకులు కొనకటి మొగిలి,మైనొద్దీన్,మెరుగు వీరేశం,బాబు మల్లేష్,యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు

# ఆంగ్ల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించాలి

## డీఈవో డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి




**మరిపెడ,జనవరి22(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ లోని ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్ లో ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ మరియు జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా స్థాయి ఆంగ్ల ఒలంపియాడ్ మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఆంగ్ల ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా ఆంగ్ల పత్రికలు చదవాలని, విద్యార్థులు వారి స్థాయిని బట్టి డిక్షనరీలు ఉపయోగించాలని,స్పెల్ బి,స్పెల్ విజర్డ్ లాంటి పోటీ పరీక్షలలో పాల్గొనాలని, ఎన్డిసి,ఎన్డి టీవీ లాంటి ఆంగ్ల ప్రోగ్రామ్స్ వీక్షించి ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని అన్నారు.ఆంగ్ల ఉపాధ్యాయుల ప్రభావం విద్యార్థులపై ఎలా ఉండాలంటే వారి జీవితంలో కమ్యూనికేషన్ స్కిల్స్ ద్వారా ఉన్నత స్థానాలు పొంది,ఆంగ్ల ఉపాధ్యాయులను జీవితకాలం గుర్తుంచుకునే లాగా ఉండాలని అన్నారు.పదవ తరగతిలో విద్యార్థులందరూ పాస్ అయ్యే లాగా శిక్షణ ఇవ్వాలని కోరారు.తదుపరి పదవ తరగతి విద్యార్థుల కోసం ఎల్టా తయారుచేసిన ఐపాస్ స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించారు.పోటీ పరీక్షలలో ఇంగ్లీష్ ఒలంపియాడ్ స్ట్రీమ్ వన్ విభాగం నుండి జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ మహబూబాబాద్ ప్రథమ, జడ్పీహెచ్ఎస్ తొర్రూర్ ద్వితీయ, జడ్పీహెచ్ఎస్ ముప్పారం కలాన్ తృతీయ స్థానం మరియు స్ట్రీమ్ టు విభాగంలో నెల్లికుదురు మోడల్ స్కూల్ ప్రథమ,మరిపెడ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానాలు సాధించారు. ఎలక్యూషన్లో జడ్పిహెచ్ఎస్ ఆలేరు ప్రథమ, జడ్.పి.హెచ్.ఎస్ కే సముద్రం స్టేషన్ ద్వితీయ మరియు జడ్.పి.హెచ్.ఎస్ దాట్ల తృతీయ స్థానాలు పొందారు. స్ట్రీమ్ టు విభాగంలో చిలుకోడు మోడల్ స్కూల్ ప్రథమ మరియు మరిపెడ మోడల్ స్కూల్ ద్వితీయ స్థానాలు సాధించారు. విజేతలకు జిల్లా విద్యాశాఖ అధికారి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిధులు జిల్లా సైన్స్ అధికారి అప్పారావు,ఏకశిలా ఏంజెల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ రెడ్డి, ఎల్టా జిల్లా బాధ్యులు సత్యనారాయణ,సైదులు రెడ్డి, లక్ష్మయ్య,శ్యామలాదేవి,అనిత, మండల బాధ్యులు, గైడ్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గీత కార్మిక సంఘం

## క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎస్సై జక్కుల సతీష్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ను ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం సోసైటీ అధ్యక్షుడు కోటగిరి సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ తాళ్ల పహాడ్ తాటివనంలో గీతకార్మిక సంఘం క్యాలెండర్ ను వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్,ఈజీఎస్ ఏపిఓ నారగోని సునీత గౌడ్ హాజరై ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎస్సై జక్కుల సతీష్, సునీత గౌడ్ లు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికులు ఐక్యంగా ఉండాలని గీత కార్మికులు తమ రోజువారీ వృత్తి పనుల్లో తగు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యుడు పులి రమేష్ గౌడ్ సంఘం మండల అధ్యక్షుడు గునిగంటి శోభన్ గౌడ్ లు మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల హక్కులకోసం రాజకీయాలకు అతీతంగా కల్లుగీత కార్మికసంఘం పోరాటం చేస్తుందని అన్నారు.కల్లుగీత కార్మిక సంఘం గత 67 ఏళ్ళుగా కల్లు గీత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్లుగీత వృత్తి చేస్తున్న ప్రతీగీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం (సెఫ్టి మోకులు)ఇవ్వాలని, టూ వీలర్ బైక్స్ ఇవ్వాలని, 50 ఏళ్ళు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ 40వేలు ఇవ్వాలని,ఏడాది కాలంగా తాటి చెట్లపై నుండి పడిన బాధితులకు తాడి కార్పొరేషన్ చెక్కులు,ఎక్స్ గ్రేషియా చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. మెడికల్ బోర్డు విధానం సులభతరం చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని,జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏఎస్సై కృష్ణయ్య,మునిగాల బాబు గౌడ్,మండ రాజు గౌడ్, పోశాల వీరమల్లు గౌడ్, దేశిని రాజు గౌడ్,దొమ్మటి రాజ సమ్మయ్య గౌడ్, మునిగాల రవీందర్ గౌడ్, మండ వెంకన్న గౌడ్,తడుక బిక్షపతి గౌడ్,గుర్రం సురేష్ గౌడ్,బుర్ర సాంబయ్య గౌడ్, మునిగాల రవి గౌడ్, ముత్యాల విజేందర్ గౌడ్, తాళ్లపల్లి వేణు గౌడ్, నాయకపు ఓదెలు గౌడ్, మునిగాల శివ గౌడ్,దేశిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులను నియమించాలని వినతి



**సర్వే బృందానికి వచ్చిన అధికారులకు సిపిఎం వినతి**

**గార్ల,జనవరి 23(ప్రజా జ్యోతి)**

గార్ల: స్థానిక సిహెచ్ సి హాస్పిటల్ లో పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది ని నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కోరారు. గార్ల మండల కేంద్రం లో ఉన్న సిహెచ్ సి హాస్పిటల్ కు వసతుల సర్వే నిమిత్తం వచ్చిన కేంద్ర వచ్చిన కేంద్ర పరిశీలన వైద్య బృందం అధికారులు షంతిల్ కుమార్, నిలోహణ లకు సిపిఎం అధ్వర్యంలో బుధవారం మండల కార్యదర్శి అలవాల సత్యవతి,మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో అంబటి వీరస్వామి, కుంట రామకృష్ణ, సంగు నాగరాజు,మైసా అశోక్, కందునూరి సుజాత, పద్మావతి, ఉమా, కోటయ్య, సాయి, రమేష్ వెంకటేష్,రాము, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి నియోజక వర్గ ఎం.ఎల్. ఏ. యశ స్విని రెడ్డి.




**రాయపర్తి, జనవరి 22,ప్రజా జ్యోతి:** అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పతకాలను 26వ జనవరిన ప్రారంభించడానికి గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అర్హులైన వారందరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు. బుధవారం రాయపర్తి మండలంలోని కొలను పెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట ఇస్తే తప్పేది లేదన్నారు. ఇలాంటి పైరవీలకు తావు లేకుండా అర్హులైన వారందరికీ ఈనెల 26న నాలుగు పథకాలను అమలు చేసి అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా లాంటి పథకాలను ప్రవేశపెడు తున్నామన్నారు. ఈ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఇది నిరంతర ప్రక్రియ అని రేషన్ కార్డులు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. మహిళల స్వావలంబన కోసం, ఆడబిడ్డలు భద్రత శ్రేయస్ కోసం అనేక రకాలైన మహిళా సంక్షేమ పథకాలను ప్రభుత్వం ప్రవేశ పెడుతున్నదని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మన్నారు. ఇకముందు రేషన్ కార్డుల ద్వారా నిత్యవసర సరుకులను కూడా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ది పొందాలని కోరారు. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. వెంటనే స్పందించిన ఆమె త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**వెంకటాపురం,జనవరి 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఈనెల25 నుంచి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సిపిఎం నాలుగవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గ్యానం.వాసు కోరారు.బుధవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో మహాసభల వాల్ పోస్టర్ లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహాసభలలో చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.పేద ప్రజలపై భారాలు మోపుతూ మరో వైపు దేశంలో మతోన్మాద భావజాలాన్ని పెంపొందిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మతోన్మాద సమస్యపై పరిష్కారానికి లోతైన చర్చలు ఈ మహాసభలో జరుపుతామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుందన్నారు.గత రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభలలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు కనిపించడం లేదని గ్రామసభలు వద్ద ప్రజలే ఆందోళనకు దిగుతున్న సంఘటన ఎదురవుతున్నాయని ఎద్దేవా చేశారు.ఈ రాష్ట్ర మహాసభలకు సిపిఎం అఖిలభారత కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,బృందాకరత్, విజయ్ రాఘవన్ హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కట్ల నరసింహాచారి, మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ,తోట నాగేశ్వరరావు,సాధనపల్లి దేవి,బొగటా సాంబి,బొగటా విజయకుమార్,దర్రా ఆనంద్, గుండమల్ల సాగర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి






**భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు,**

**జిల్లా రవాణా శాఖ అధికారి సంధాని**

**భూపాలపల్లి బ్యూరో్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధానీ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాటారం రోడ్డులోని హనుమాన్ టెంపుల్ నుంచి అంబేత్కర్ సెంటర్ వరకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి, మానవహారం పాటించారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా లక్ష యాభై వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయని, తగిన జాగ్రత్తలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గించాలని అన్నారు.జిల్లా రవాణా అధికారి మహమ్మద్ సంధానీ మాట్లాడుతూ ప్రాణాల కంటే ముఖ్యమయినది ఏది లేదని, రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తప్పక పాటించాలని, మద్యం తాగి వాహనం నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని, అతివేగం అనర్థదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్, ఎస్సైలు సుధాకర్, శ్రీనివాస్, శ్రీలత, ఏ ఎం వి ఐ సు%శీ%దర్ లాల్, శ్రీనివాస్, శిక్షణ ఎస్సై గీత, నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి





**ఈవో ఆఫీస్ ఎదుట బిజెపి నాయకుల ధర్నా**

**భూపాలపల్లి బ్యూరో్ జనవరి 22 (ప్రజా జ్యోతి)**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో జరిగిన అపచ్రతుని, నిరసిస్తూ బిజెపి రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఈవో ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఫోక్ సింగల్ మధుప్రియ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి గర్భాలయంలో తలుపులు మూసి, దర్శనాలను నిలిపేసి సాక్షాత్తు స్వామి వారి సన్నిధిలో ఫోక్ సాంగ్ షూట్ చేయడంపై బిజెపి నాయకులు తీవ్రంగా మండిపడ్డారు.సాక్షాత్తు గర్భ గుడిలో ఈవో మరియు దాదాపు 50మంది సిబ్బంది మధ్యలో ఈ రకంగా కాళేశ్వర ఆలయ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా చేసిన ఈవోని వెంటనే సస్పెండ్ చేసి, మధుప్రియ చేసిన సాంగ్ షూటింగ్ డిలీట్ చేసి, వెంటనే సంబంధిత యూట్యూబ్ చానెల్ ని బ్యాన్ చేయాలనీ బీజేపీ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామని చల్ల నారాయణరెడ్డి అన్నారు. అనంతరం కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో అధికారికంగా యూట్యూబ్ చానెల్ ని బ్యాన్ చేయాలనీ లిఖితపూర్వకంగా ఎస్సై కి లెటర్ అందజేశారు. ఈ తప్పు జరగడంలో పాత్ర పోషించిన ప్రతి ఒక్కరి మీద చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,మాజీ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, బొల్లం కిషన్, గోరె శ్రీకాంత్, కాటారం, మాలహర్ రావు మండల అధ్యక్షులు పాగే రంజిత్, బండ శ్రీకాంత్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలీఫ్, కొక్కు శ్రీనివాస్,అడవ లక్ష్మినారాయణ, ఐలయ్య యాదవ్, బీజేపీ నాయకులు ఉన్నారు.

### ప్రజాపాలన గ్రామ సభలో

# పాల్గొన్న కాలెక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట జనవరి 22 (ప్రజా జ్యోతి ):**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై బుధవారం వర్ధన్నపేట మండలం కడారిగూడెం లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డి, మండల తహశీల్దార్ విజయ్ సాగర్ మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ఏరియా నిబంధనల ప్రకారం మాత్రమే ప్రభుత్వ పథకాల ఎంపిక జరగాలి

**– తుడుం దెబ్బ**

**కొత్తగూడ జనవరి22 (ప్రజాజ్యోతి):** కొత్తగూడ : ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం-దెబ్బ" మండల అధ్యక్షుడు పూనెం సందీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశ లో జిల్లా అధ్యక్షుడు సువర్ణ పాక వెంకట రత్నం పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి కోసం వారి సాంస్కృతి , సాంప్రదాయాలకు ,హక్కులు ,చట్టాలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నందున భారత రాజ్యాంగం ఆదివాసులకు ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వడం జరిగింది. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి కోసం 1976 సం...లో " దేబర్ కమిషన్ " సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలే ఐటిడిఎ లు.వీటికి స్వయం ప్రతి పత్తి అధికారాలు ప్రత్యేక నిధులు విధి విధానాలతో ఈ భూ భాగంలో జి, ఓ 57 ప్రకారం " సింగిల్ లైన్ అడ్మిన్ స్ట్రేషన్" అమలులో ఉంటుంది.కావున ఇతర చట్టాలు ,జి ఓ లు 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతం లో చెల్లవు.భారత రాజ్యాంగం లోని 5 వ షెడ్యూల్ ను అనుసరించి షెడ్యూల్ ప్రాంతాలకు ప్రత్యేకంగా భూ బదలాయింపు నిషేధ చట్టలు అమలులో ఉన్నవి. 1/59 చట్టం ప్రకారం గిరిజనుల భూములను గిరిజనేతరులు కొనడానికి వీలులేదని నిషేధించడం జరిగింది. 1/70 చట్టం ప్రకారం గిరిజనేతరుల భూమిని కూడా గిరిజనేతరులు కొనడానికి వీలులేదని నిషేధించడం జరిగింది. పేసా చట్టం ప్రకారం ఆదివాసీల అభివృద్ధి కోసం పేసా గ్రామ సభల తీర్మానం ప్రకారమే అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇళ్లు, పథకాల అమలులో 5 వ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ చట్టాలను పరిగణనలోకి తీసుకోని నిరుపేదలైన ఆదివాసీలను ఎంపిక చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రభుత్వం పేసా గ్రామ సభల స్థానం లో జనరల్ గ్రామ సభలు నిర్వహించి ఏజెన్సీ లో ఆదివాసీల హక్కులను , చట్టాలను , కలరస్తూ ఆదివాసీలను మోసం చేస్తుంది. భారత రాజ్యాంగం ఆదివాసీల కోసం ఏజెన్సీ ప్రాంతంలో పొందు పరిచిన చట్టాలను గౌరవించి అర్హులైన ఆదివాసీలను ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయాలని " ఆదివాసీ హక్కుల పోరాట సమితి – తుడుం దెబ్బ " డిమాండ్ చేస్తుంది. ఆదివాసీ హక్కులు , చట్టాలను విఘాతం కలిగించే విధంగా ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తే " తుడుం-దెబ్బ " చూస్తూ ఉరుకోదని హెచ్చరించారు.కార్య క్రమంలో సువర్ణ పాక వెంకట రత్నం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు , వట్టం శ్రీను బాబు తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు, ఈర్ప రవి మండల మాజీ అధ్యక్షుడు తుడుం దెబ్బ , పూనెం సందీప్ కుమార్ తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కొత్తగూడ , సిద్ధబోయిన కిషోర్ ఆదివాసీ నిరుద్యోగ జాక్ ఉమ్మడి మండల అధ్యక్షుడు , ఈసం శ్రీ రాములు , కుంజ సమ్మయ్య , మద్దెల సారయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ

**అర్హులు ఆందోళన చెందవద్దు.**

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి.**

నిరంతరం అర్హులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రభుత్వ పథకాల విషయంలో ఎవరు కూడా ఆందోళన చెందవద్దని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రజా పాలన గ్రామసభను నిర్వహించారు. గ్రామసభ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు,



ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే గ్రామపంచాయతీ కార్యదర్శి కి లిఖితపూర్వకంగా తెలియ జేయవచ్చన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి హెల్ప్ డెస్క్ లో దరఖాస్తులను అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, మండల ప్రత్యేకాధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఇతర అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# డ్రైనేజ్ స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి.**

పరకాల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు వెల్లంపల్లి రోడ్డులో గల సైడు డ్రైనేజ్ స్థల పరిశీలన చేసిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఏకు రాజు, మున్సిపల్ ఏఈ రంజిత్, నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, రేండ్ల సంపత్, వేముల ఆంజనేయులు, సాదు రఘువీర్, తెప్ప కన్నయ్య, డివిఎన్ చారి, కొండపల్లి చందు, బొచ్చు మోహన్, మునుగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి.**



పంచాయతీ రాజ్ శాఖ ఈఈ గూడెం శంకరయ్య తల్లి గూడెం నర్సవ్వ కొద్దిరోజుల క్రితం మృతిచెందగా నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలో ఆమె దశదిన ఖర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఆయన వెంట నడికుడ,పరకాల మండలాల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



# హన్మకొండలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మాట్లాడుతూ హాస్టల్ నిర్మాణానికి స్థల అనుకూలత ఇతర అంశాల పరిశీలనకు సర్వే నిర్వహించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక అవసరాలను గుర్తించి, వాటి అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో



శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు చేసుకునే పేద మహిళలకు ఆర్థికంగా లబ్ది చేదోడుగా ఉండడమే కాకుండా భద్రత ఉంటుందన్నారు. మహిళల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వారికి మెరుగైన మౌలిక వసతులను అందించడంలో ఎల్లప్పుడూ అంకితభావంతో పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమకళ , డీఈ ప్రశాంత్ , ఆర్డీఓ రమేష్ రాథోడ్, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, హన్మకొండ తహసీల్దార్ శ్రీపాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మక కార్యక్రమాలు బాగున్నాయి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు చాలా బాగున్నాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సివి రామన్ సైన్స్ ల్యాబ్, సావిత్రిబాయి పూలే గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలోని కిచెన్ గార్డెన్, సైన్స్ ల్యాబ్ లోని పరికరాలను, ప్రయోగాలకు సంబంధించిన అంశాలను కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను ఉపాధ్యాయులు, విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక తహసిల్దార్ నాగరాజు పాఠశాల విద్యార్థుల కోసం సైన్స్ మెటీరియల్, గ్రంథాలయానికి సంబంధించిన పుస్తకాల కోసం ఆర్థిక సహకారం అందించగా స్థానిక దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో వివిధ వస్తువులను అందించేందుకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో వివిధ




వసతుల కల్పనకు ముందుకు వచ్చిన తహసీల్దార్ నాగరాజు, స్థానిక దాతలను కలెక్టర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. సమావేశం అనంతరం పాఠశాల విద్యార్థులకు బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు కలెక్టర్ అందజేశారు.

ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె. నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**ప్రత్యేక అధికారి డాక్టర్ ధర్మేంద్ర నాయక్**

**ఆత్మకూరు, జనవరి 22, ప్రజాజ్యోతి:**



అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేస్తుందని, లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రత్యేక అధికారి డాక్టర్ ధర్మేంద్ర నాయక్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ గ్రామ పంచాయతీలో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభ నిర్వహించనైనది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల జాబితాలను గ్రామ పంచాయతీలో ప్రచురించడమైనది. అలాగే ఎక్కడైతే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు గాని, రేషన్ కార్డు గాని, జాబితాలో రానివారు దరఖాస్తు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయకుమార్, ఏ ఈ ఓ, స్టెల్లా, టిపి శ్రీధర్, పంచాయితీ సెక్రటరీ సృజన, జూనియర్ అసిస్టెంట్ సతీష్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు

# చల్లా పరామర్శ

**ఆత్మకూరు, జనవరి 22, ప్రజాజ్యోతి:**

ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాదాసీ బాబు తల్లి సుశీలమ్మ ఇటీవలే మృతి చెందగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి పరకాల మాజీ ఎమ్మెల్యే నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ఓసి త్రీ లోకాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురి అరెస్టు వివరాలు వెల్లడించిన ఎస్ఐ రేఖ అశోక్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22**

పరశురాం పల్లి సమీపంలోని ఓసి త్రీ లో కాపర్ వైర్ దొంగిలించిన ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు. బుధవారం గణపురం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ అశోక్ వివరాలు వెల్లడించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు కి చెందిన ఏడుగురు వ్యక్తులు రౌతు భరత్,పల్లపు నర్సింహా రావు, కల్లూరి కనకయ్య, రౌతు మల్లేశ్వరి, మక్కల రజిత, రౌతు రమాదేవి బోదాసు చిట్టీ లు దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఓసి త్రీ లో దొంగిలించిన కాపర్ వైర్ ను ముక్కలుగా చేసి సంచుల్లో పెట్టుకుని గణపురం బస్టాండుకు చేరుకొని ఇక్కడి నుండి నేరుగా వారి స్వగ్రామానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాని కి పాల్పడ్డట్లు తెలిపారు.వారి వద్ద కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ వివరించారు. వారి వద్ద రూ.40 వేల విలువచేసే నలభై కిలోల కాపర్ వైరు లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. దొంగతనానికి పాల్పడిన ఏడుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



## ఫిబ్రవరి 2న జరిగే యుద్ధభేరి సభ ను విజయవంతం చేయాలి



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22 ఫిబ్రవరి** 2న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ కళాశాల మైదానంలో నిర్వహించే బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని సంఘీభావంగా బత్తుల సిద్దేశ్వర అధ్యక్షతన భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో బీసీ సోదరులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాఅధ్యక్షులు మున్నూరు కాపు సంఘం పెండ్యాల సంపత్ పటేల్, ఓబీసీ జేఏసీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ జంగిలి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు భూపాలపల్లి జయశంకర్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

## రాంనాయక్ తండ గ్రామ సభను సందర్శించిన మారం సుమన్ రెడ్డి





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

మంత్రి సీతక్క ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ప్రజాప్రభుత్వం లోని సంక్షేమ పథకాలు ప్రజలకు అందేవిధంగా గ్రామాలలో జరుగుతున్న గ్రామసభలకు భూపాలపల్లి మండలం ములుగు నియోజక వర్గంలోని రాం నాయక్ తండ గ్రామ పంచాయతీలో జరిగిన గ్రామ సభను బుధవారం యూత్ కాంగ్రెస్ ములుగు నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి సందర్శించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని,ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలు ప్రజలకు తెలిసేలా చెప్పాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా అప్లికేషన్ లు తీసుకోవాలని అధికారులను కోరారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మహిళలను అడిగి తెలుసు కున్నప్పుడు గత పది ఏళ్ల నుండి రేషన్ కార్డు,పేదలకు ఇండ్లు ఇవ్వలేదని,రోడ్లు వేయలేదని,ప్రస్తుత ప్రభుత్వం అన్ని పథకాలు అమలు చేస్తున్నారని మహిళలు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధికార ప్రతినిధి కోదూరు రమేష్, భూపాలపల్లి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు పోరిక సమ్మయ్య,పోరిక రవీందర్, కొర్ర అరుణ్ లాల్,యూత్ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే జి ఎస్ ఆర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 22**




గణపురం మండలంలోనిమైలారం, గాంధీనగర్ లో బుధవారం జరిగిన గ్రామాప్రజా పాలన సభల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను నిజమైన అర్హులందరికీ అందించడం కొరకే ఈ గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26 నుంచి అందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు కార్యక్రమంలోతహసిల్దార్ మద్రాస్ సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎ ల్ భాస్కర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ మాజీ జెడ్పిటిసి ముత్యాల రాజయ్య రెవెన్యూ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ (ఎంఎల్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రసాదన్న

**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):** ములుగు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ప్రసాదన్న మాట్లాడుతు ములుగు జిల్లాలోని మంగపేట మండలం కమలాపురం గ్రామంలో సుమారుగా 1978 లో ఫ్యాక్టరీ బిల్ట్ పరిశ్రమను ప్రారంభించారు అన్నారు . ఆనాటి నుండి అట్టి పరిశ్రమలో సుమారుగా 650 మంది కార్మికులు ప్రత్యక్షంగా ఉపాధిని పొందడం పది వేల మంది పరోక్షంగా ఉపాధిని పొందారు. కానీ 2014 సంవత్సరంలో పరిశ్రమకు నష్టం వాటిల్లిందని సాకుతో యాజమాన్యం లాకౌట్ చేయడంతో కార్మికులకు 2015 నుండి2020 వరకు కార్మికులకు వేతనాలు ఇతర బెనిఫిట్స్ చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ప్రస్తుతం ఐటిసి వారికి అమ్ముకోవడం జరిగింది అని అన్నారు . ఈ మధ్యకాలంలో కార్మికులు అనేకమార్లు ఆందోళనలు చేయటం లేబర్ కోర్టులను ఆశ్రయించడం జరిగినది. చివరికి లేబర్ జాయింట్ కమిషనర్ ఇచ్చిన ఆర్డర్లో చెల్లించాల్సిన డబ్బులను కూడా చెల్లించకుండా యాజమాన్యం వ్యవహరించి పూర్తిగా ఆ జడ్జిమెంట్లకు భిన్నంగా చట్ట విరుద్ధంగా యాజమాన్యం పాల్పడి కార్మికులకు ద్రోహం చేసింది. అట్టి ఆస్తులను ఇతర కంపెనీలకు అమ్మేసుకోవటం ఆ కంపెనీ యాజమాన్యం అందులో వేరే పరిశ్రమ నిర్మాణం కోసం ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కావున వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలను, మరియు పిఎఫ్, గ్రాడివిటీ బెనిఫిట్స్ను చెల్లించాలి అని అన్నారు.ఆ తర్వాత మాత్రమే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) నాయకులు కామ్రేడ్ పల్లెబోయిన స్వామి, కామ్రేడ్ బానోతు నరసింహ, కామ్రేడ్ నాంపల్లి స్వామి, కామ్రేడ్ మొగిలి పాల్గొన్నారు.



## వీధి కుక్కల దాడిలో ఐదుగురికి గాయాలు

**టేకుమట్ల జనవరి 22 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. ఒకే రోజు 5 మంది పై దాడి చేశాయి.చిన్న పిల్లలు మరియు,పెద్దవారు బయటికి రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు.రోడ్ల పై నడుచుకుంటూ వెళ్లాలంటే కుక్కలు ఎటునుంచి వచ్చి దాడి చేస్తాయో అని భయం తో వణికిపోతున్నారు...తల్లిదండ్రులు చిన్న పిల్లలను బయటికి పంపియాలంటే భయపడుతున్నారు. అధికారులు స్పందించి విధి కుక్కల నుంచి గ్రామ ప్రజలను కాపాడలని కోరుతున్నారు.



## లబ్ధిదారులు ఎంపికలో అధికారులు నిబద్ధతతో పని చేయాలి

**మున్సిపల్ కమిషనర్ సుష్మ**

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి:** తెలంగాణ ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు పరుస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా బుధవారం పరకాల పట్టణంలోని 3,4, 15, 16, 17 ,22 వార్డులలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిషనర్ సుష్మ మాట్లాడుతూ తొలి జాబితాలో పేరు నమోదు కాని వారు గ్రామసభలో నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా వార్డులకు సంబంధించిన అధికారులు దరఖాస్తుదారులు వచ్చే సందేహాలను నివృత్తి పరిచి ప్రజాహితమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుపై లబ్ధిదారులు ఎంపికలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం 1,2,12, 13, 14 వార్డులో గ్రామసభ స్థానిక సి ఎస్ ఐ స్కూల్ ఆవరణలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్వో రఘు, టిపిఎస్ ఖురేషి, కౌన్సిలర్లు చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, మెప్మాలు, హెల్త్ సిబ్బంది, ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## సి పి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎల్కతుర్తి నూతన ఎస్.ఐ.

**పరకాల, జనవరి 22, ప్రజా జ్యోతి.**

ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాద పూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ, నీతి, నిజాయితీతో పనిచేయాలని పోలీస్ కమిషనర్ నూతన ఎస్.ఐ కి సూచించారు.



# రోడ్డు భద్రతా మనకు మన కుటుంబానికి రక్షణ





**-బైక్ ర్యాలీని ప్రారంభించిన సీపీ అంబర్ కిషోర్ ఝా**

**హసన్ పర్తి,జనవరి -22(ప్రజాజ్యోతి):**
వాహనదారులు విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని బుధవారం రవాణా శాఖ ఉప కమీషనర్ పుప్పాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. ఈ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా,రవాణా శాఖ ఉప కమిషనర్ శ్రీనివాస్ పుప్పాల అదనపు, డిసిపి సురేష్‌కుమార్, ఎసిపిలు సత్యనారయణ,నాగయ్య, జిల్లా రవాణాశాఖాధికారి వేణుగోపాల్, ఎంవీఐ లు కిశోర్ బాబు, కీర్తి ఉదయ్,శ్రావ్య, ఆర్.ఐలు స్పర్జన్ రాజ్, సతీష్,చంద్రశేకర్‌తో పాటు రోడ్డు రవాణా శాఖ,పోలీసుశాఖకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరీ చెప్యాల ప్రభాకర్? ఎందకు అతని గురించి మాట్లాడుకోవాలే?

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

**భీమదేవరపల్లి జనవరి 22ప్రజాజ్యోతి**

అంబేద్కరీజం, బుద్దీజం, మార్క్సిజం సంపూర్ణంగా అధ్యయనం చేసాడు. 'తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుంది' అనే నినాదాలు, ఎర్ర జెండాల రెపరెపలు అకాశాన్ని ఎరుపెక్కిస్తున్న సమయంలో, యువకులంతా 'ఎర్రజెండడెర్రజెండా ఎన్నియలో, ఎర్రెర్రెనిదీ జెండా ఎన్నియలో, పేదలపాలిటెన్నియలో, మరి పెన్నిది ఈ జెండన్నియలో' అనే పాటలు సాయుధ దళాలవుతూ తెలంగాణ యువత కవాతు చేస్తున్న సందర్భంలో 20 సంవత్సరాల యువకులంతా వెలుతున్న ఆ దారితో గొడవ, పేచి లేకుండానే దళిత, బహుజన జెండాను భుజాన వేసుకొని అంబేద్కరీజం, బుద్దీజంపై ఉపాన్యాసాలు ఇస్తూ కాన్షీరాం నీల్ జెండాతోనే రాజ్యాధికారం సిద్దిస్తుందని ప్రచారం చేస్తూ దాదాపు 40 సంవత్సరాల జీవితం అంటే మరణం చివరి వరకు అలుపెరుగకుండా నమ్మిన సిద్ధాంతం కోసమే పనిచేసాడు . అతని ప్రసంగం ఒక్కసారి వింటే చాలు అతనితో ఎవ్వరికైనా దోస్తాని చేయాలనిపిస్తోంది. అతనితో ముచ్చటిస్తుంటే అంబేడ్కర్ రచనలన్ని కళ్ళముందు కదలాడుతుండేవి. రైతులతో రైతులాగా,



కూలీలతో కూలీలాగా, విద్యార్థులతో విద్యార్థిలాగా, కార్మికులతో కార్మికుడిలాగా, ఉపాధ్యాయులతో, మేధావులతో ఓ అధ్యయనశీలిగా తను నమ్మిన సిద్ధాంతాంపై మాట్లాడి ఘర్షణ లేకుండా ఒప్పించి మెప్పించేవాడు. ఈ తత్వమే అతన్ని అన్ని వర్గాల ప్రజలకు దగ్గరచేసి అభిమానించేలా చేసింది. అంబేడ్కర్ సంఘాల నిర్మాణంలోను, పోరాటాలలోను క్రియాశీలపాత్ర పోషించాడు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు నెలకొల్పడానికి అవిశ్రాంతంగా కృషిచేసాడు. 'ఈ విగ్రహాలు భవిష్యత్ తరాలలో విప్లవాత్మక భావజాలాన్ని నెలకొల్పే చైతన్య మూర్తులు' అని ఒక సందర్భంలో విగ్రహాలు నెలకొల్పడంపై మాట్లాడుతూ చెప్పాడు. తెలంగాణలో ఎన్‌కౌంటర్లు, కౌంటర్లు జరుగుతూ నేలంత రక్తం ఏరుల్కై పారుతున్న సమయంలో, 'ఎన్‌కౌంటర్లన్ని ప్రభుత్వ హత్యలే' అని ఎంత గట్టిగా నినదించి అమరుల శవాలను భుజానెత్తుకొన్నాడో, ఇన్‌ఫార్మర్ల పేరిట జరుగుతున్న కౌంటర్లలో దళిత బహుజనులు బలవుతున్నప్పుడు అంత గట్టిగానే తన వాణి వినిపించాడు. కారంచేడు, నీరుకొండ, చుండూరు, పదిరికుప్పం లాంటి సంఘటనలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు నాటి ఉమ్మడి, నేటి తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ జరిగిన దళిత, బహుజనులను సమీకరించి ధర్నాలు, రస్తారోకోలు చేసాడు. అగ్రకులాలకు, బహుజనులకు, దళితులకు మధ్య ఎక్కడ ఘర్షణ తలెత్తిన వెంటనే అక్కడకు వెళ్ళి తన మాటలతో, చేతలతో రెండు వర్గాల మధ్య ఘర్షణను నివారించి స్నేహపూర్వక వాతావరణాన్ని నెలకొల్పేవాడు. దళితులపట్ల తప్పు చేసిన అగ్రకులాలకు అండగా నిలబడ్డ ఏ పోలీస్ అధికారికి శిక్షపడకుండా ఆయన వదలలేదు. అందుకే సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండా అతన్ని అధికారులు కూడా పిలిచి సామరస్యపూర్వకంగా పరిష్కరించమని కోరేవారంటే అతనిపట్ల వాళ్ళకున్న విశ్వాసాన్ని అర్థం చేసుకోవచ్చు. బ్రాహ్మణీజాన్ని ఎంతగా వ్యతిరేకించేవాడో బ్రాహ్మణులతో ముఖ్యంగా కొత్తకొండ బ్రాణ్మణులతో అంత స్నేహం. అగ్రకులాదిపత్యాన్ని ఎంతగా వ్యతిరేకించేవాడో అన్ని రకాల అగ్రకుల పెద్దలతో అంతా స్నేహంగా ఉండడం అతనికే సాధ్యం. హుస్నాబాద్, భీమదేవరపల్లి, హుజురాబాద్, సిరిసిల్ల, జగిత్యాల ముఖ్యంగా పాత కరీంనగర్‌జిల్లా అంత కలెదిరిగి బహుజన్ సమాజ్ పార్టీ పాత కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి బి.ఎస్.పిని విస్తృతం చేసి 1999 అసెంబ్లీ ఎన్నికల్లో ఎం.ఎల్.ఏగా పోటీ చేసే స్థాయికి ఎదిగి నియోజకవర్గంలోని సమస్యలన్నింటిని ప్రజలముందు పెట్టి నిర్లక్ష్యానికి కారణమైన పాలకపార్టీలను నిలదీసి, ' ఓట్లు మావి, సీట్లు మీవా, ఇకపై చెల్లదు, ఇకపై సాగదు ' అంటూ నినదించాడు. తనకు సమకాలీనంగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన వారంతా ఉన్నత పదవులలోకి వెలుతున్నప్పుడు కూడా జెండాను, పార్టీనీ మార్చకుండా ప్రతిపక్షంగా ప్రజల కోసం నిలబడడం ఎంత గొప్ప విషయం! తెలంగాణ మలి దశ ఉద్యమానికి పూర్వరంగం ఏర్పాటు చేయడంలో భాగంగా ఉపాధ్యాయ సంఘాలు, పార్టీలు నిర్వహించిన విద్యా సదస్సులకు ఆహ్వాన సంఘం అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షుడిగా, మండలంలో జరిగిన తెలంగాణ జాగరణ సభలకు ముఖ్యవక్తగా పనిచేసాడు. తెలంగాణ విద్యావంతుల వేదిక, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీల ఏర్పాటులో అనేక మిలిటెంట్ పోరాటాలలో అనుభవం ఉన్న మండల జె.ఏ.సి చైర్మన్ సారయ్యతో కలిసి అనేక పోరాటాలకు రూపకల్పన చేయడంతోపాటు తను జె.ఏ.సిలో జిల్లా స్థాయి బాధ్యతల్లో పనిచేసాడు. రాత్రిపూట జరిగే తెలంగాణ జాగరణ సభలలన్నింటిలో తెలంగాణపై ప్రజలను చైతన్య పరుచడానికి ఎన్నో ఉపన్యాసాలిచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను ప్రజలముందు పెట్టాడు. 2010 జనవరి 15న కొత్తకొండ జాతరలో జరిగిన ధూం ధాం సభలో ఆయన చేసిన ఉపన్యాసం హజరైన లక్షల మందిలో తెలంగాణ స్పూర్తి నింపింది. ముల్కనూర్‌లోని ఎం.ఎల్.ఏ ఇంటిపైన, పోలీస్‌స్టేషన్‌పైన ఇతర ప్రభుత్వ కార్యాలయాలపైన నల్ల జెండాలను ఎగురవేసి తన నిరసన తెలిపాడు. ఇనుపరాతి గుట్టల పరిరక్షణకై జరిగిన ఉద్యమంలో చెప్యాల ప్రభాకర్ సారయ్యసార్‌తో కలిసి కీలక భూమిక పోషించాడు. ఉద్యమ కాలంలో ఓ మంత్రి రూరల్ బ్యాంక్‌ను సందర్శించడానికి వస్తే గెరిల్లాదాడి చేసి తరిమి తరిమి కొట్టిన సంఘటనకు సారయ్య సార్‌తో కలిసి పథక రూపకల్పన చేసి తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను జాతీయ స్థాయిలో పతాక స్థాయికి చేర్చాడు. మిలియన్ మార్చ్, సాగరహారాలకు నిర్బంధాన్ని లెక్క చేయకుండా రహస్యంగా హైదరాబాద్‌కు వెళ్ళడమేకాదు, టి.జె.ఏ.సి సంసద్ యాత్ర తలపెడితే డిల్లీకి వెళ్ళి తెలంగాణ డిమాండ్‌ను నినదించాడు. రైల్‌రోకోలో లాఠీ దెబ్బలు తిన్నాడు. ఉద్యమ కాలంనాటి అనేక కేసులను మోయడమేకాదు జైలు శిక్ష అనుభవించాడు. ముల్కనూర్ అంబేడ్కర్ కూడలిలోని తెలంగాణ అమరవీరుల స్థూపం నిర్మాణంలో ఆయన కృషి ఎనలేనిది. తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడితే ఎంతో సంతోషపడ్డాడు. వచ్చిన తెలంగాణలో జరుగుతున్న తప్పులను వదిలిపెట్టకుండా నిలదీసాడు. ప్రభాకర్ మంచి రచయిత. తన ఆలోచనల్ని తన 45 ఏళ్ళ ఉద్యమ అనుభవాలను ఒక క్రమ పద్ధతిలో రాయడానికి చేసిన ప్రయత్నానికి సంబంధించిన రాత ప్రతులు నేను కొన్ని చూసాను. భద్రపరిచిన వాటన్నింటిని సేకరించి ఒక పుస్తకంగా తీసుకు వచ్చే ప్రయత్నం కూడా జరగాల్సి ఉంది. ప్రభాకర్ మంచి హాస్యప్రియుడు కూడా! తన అనుభవంలో ఎదురైన అనేక సంఘటలను హాస్యంగా మార్చి కడుపుబ్బ నవ్వించేవాడు. కరువు మండలమైన భీమదేవరపల్లి మండల మెట్ట ప్రాంత రైతాంగ ప్రధాన సమస్యల్కైన వరద కాలువ, త్రాగు నీరు సాధనకై బహుజన సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) ఆధ్వర్యంలో బహుజన చైతన్య పాదయాత్రను మాన్యశ్రీ కాన్షీరాం జన్మదినమైన 15.3.2005 రోజున కన్నారం గ్రామంలో చేబట్టి మండలంలోని అన్ని గ్రామాలలో తిరుగుతూ, బహిరంగ సభలు నిర్వహిస్తూ నాలాంటి వాళ్ళందరిని పిలిచి ఆ సభలలో మాట్లాడిస్తూ అంబేడ్కర్ జన్మదినమైన 14.4.2005 రోజున ములుకనూర్‌లో ముగించి తను ఎటువైపో బహిర్గతం చేసాడు. భీమదేవరపల్లి మండలంలోని ధర్మారం గ్రామంలో నిరుపేద మాదిగ కుటుంబంలో జన్మించిన చెప్యాల ప్రభాకర్ జ్యోతిని ఇష్టపడి వివాహం చేసుకున్నాడు. జ్యోతి అంగన్‌వాడి టీచర్‌గా కొనసాగుతూనే ఉద్యమకారులలో స్ఫూర్తి నింపడానికి గాయకురాలిగా పాటలు పాడుతూ, ఉద్యమాలలో పాలొంటూ తన సహచరుడైన ప్రభాకర్‌కు అండగా నిలిచింది. తన ఇద్దరు అమ్మాయిలలో పెద్దమ్మాయికి తనకిష్టమైన మాయావతి అని, రెండో అమ్మాయికి వింద్యావతి అని పేర్లు పెట్టుకున్నాడు. జ్యోతి క్యాన్సర్‌తో బాధబడుతున్నప్పుడు ఆమెను బతికించుకోవడానికి ప్రభాకర్ చేసిన కృషి అంత ఇంతకాదు. 2023 అక్టోబర్ 23న జ్యోతి మరణించినప్పుడు గుండె పగిలేలా రోధించాడు. స్వల్పకాలంలోనే ప్రభాకర్‌కు ఓపెన్ హార్ట్ సర్జరీ కావడం, జ్యోతి మరణాంతరం కేవలం ఒక సంవత్సరం రెండు నెలల వ్యవధి కాలంలోనే జనవరి 14, 2025 రోజున ప్రజల ముఖ్యంగా దళిత బహుజన వర్గాల కోసం నిరంతరం పరితపించిన అతని హృదయం ఆగిపోవడం ఆయన ప్రియాతి ప్రియ స్నేహితులమైన సారయ్య సార్, నేను ఎంతో కలత చెందాం. అనేక ప్రజా ఉద్యమాల రూపకల్పనలో కీలక భూమిక పోషించిన చెప్యాల ప్రభాకర్ అస్తమయం ప్రజలకు తీరనిలోటు. ప్రభాకర్, సారయ్య సార్ మిత్ర ధ్వయంలో ప్రభాకరుడిని కోల్పోయి ఒంటరిగా నిలబడ్డ సారయ్య సార్‌కు అండగా నిలబడి చెప్యాల ప్రభాకర్ ఆకాంక్షలను, ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి...

**(23.01.2025 గురువారం రోజున జరిగే చెప్యాల ప్రభాకర్ సంస్మరణసభ సందర్భంగా...).**

## నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**హసన్ పర్తి,జనవరి-22(ప్రజాజ్యోతి):** విలీన గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్, గుండ్ల సింగారం,1వ డివిజన్ లోని పెగడపల్లి, ముచ్చర్ల, పలివెల్పుల గ్రామాలలో 3 కోట్ల 31లక్షల రూపాయల స్మార్ట్ సిటీ నిధులతో సీసీ రోడ్ లు,డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్,పాక్స్ చైర్మన్ లు మెరుగు




రాజేష్,గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి,పొన్నాల రఘు, మార్త రవీందర్, పొలం అనిల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి చేరుతాయి

**-పెంబర్తి,భైరాన్ పల్లి గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**హసన్ పర్తి,జనవరి-22(ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పథకాలు నిరంతరం జరిగే ప్రక్రియ అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నాలుగు పథకాలు రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్ అర్హులను గుర్తించుటకు బుధవారం హసన్ పర్తి మండలం పెంబర్తి, భైరాన్ పల్లి గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియన్నారు.రాష్ట్రంలో 40 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఆరు లక్షల రేషన్ కార్డులు కట్ చేసి 40 వేల రేషన్ కార్డులు ఇచ్చారన్నారు.మన ప్రజా ప్రభుత్వంలో వాళ్ళు చేసిన తప్పులు,అప్పులను సరిజేసుకుంటూ అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు ఇవ్వబోతున్నామన్నారు.కొత్త రేషన్ కార్డు ఇవ్వడంతో పాటు రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యుడికి 6 కిలోల సన్న బియ్యం ఇవ్వబోతున్నామని తెలిపారు.అదేవిధంగా గత సంవత్సర కాలంలో 20 రోజులు ఉపాధి హామీ పని చేసిన భూమిలేని నిరుపేదలు అందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు,ఇందిరమ్మ ఇల్లు,ఆత్మీయ భరోసా ఇస్తామన్నారు.గుట్టలకు కొండలకు రియల్ ఎస్టేట్ వెంచర్లకు కాకుండా వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సంవత్సరానికి ఎకరానికి రూ.12వేలు ఇవ్వబోతున్నాము...మొదటి దశలో సొంత స్థలం కలిగి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఐదు లక్షలతో కట్టిస్తామన్నరు.ఈ నాలుగు రోజులపాటు జరిగే ప్రజా పాలన



గ్రామసభలలో ఇంకా ఎవరైనా కొత్త రేషన్ కార్డుకి,ఇందిరమ్మ ఇండ్లకి దరఖాస్తు పెట్టుకుంటే వాటిని కూడా పరిశీలించి గుర్తిస్తామన్నారు.ఈ కార్యక్రమాలన్నీ నిరంతరంగా జరుగుతాయి,ఈ జనవరి 26 కు కొంత మందికి మిగతా వారికి దశలవారీగా ఈ కార్యక్రమాలన్నీ అమలు చేయబోతున్నాం.ఎలక్షన్లో మాట ఇచ్చినట్టు 2 లక్షల వరకు రుణమాఫీని 22,000 కోట్లతో చేశామన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అర్హులందరికీ అందిస్తున్నామని,మహిళల ఉచిత ప్రయాణానికి ఆర్టీసీకి ప్రతినెల 300 కోట్లు కడుతున్నాం.గ్యాస్ సిలిండర్లు 500లకే ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి వెంకటేశం, తహసీల్దార్ ప్రసాద్,సీఐ చేరాలు, ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి,ఎంఈఓ రవీందర్,ఏవో అనురాధ, ఏపీవో విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, జోర్క పూల,పంచాయతీ కార్యదర్శులు,పెంబర్తి కారోబార్ సదానందం,తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత అదృష్టం.. కేసు నమోదు..

**ఆత్మకూరు, జనవరి 22, ప్రజా జ్యోతి:**
వివాహిత అదృశ్యమైన సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వడ్డేపల్లి కోటయ్య యొక్క పెద్ద కొడుకు అయినటువంటి వడ్డేపల్లి కిరణ్ నిజామాబాదులో ఉంటున్నాడు. అక్కడ జనవరి 4వ తేదీన బైక్ పై నుండి పడి కిరణ్ కు గాయాలైనవి. అప్పటి నుండి కిరణ్, అతని భార్య మాధవి మరియు కుమారుడు సాయి రితీష్ అందరూ వచ్చి ఆత్మకూరు సొంత ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో 21వ తేదీన కిరణ్ ను హాస్పిటల్లో చూపించడానికి తీసుకెళ్లారు. ఇంటికి వచ్చేసరికి సాయి రితీష్ కనిపించలేదు. సాయి రితీష్ ను వెతకడానికి మాధవి వెళ్ళింది. మాధవి తిరిగి రాలేదు. దీంతో వడ్డపల్లి కోటయ్య గ్రామంలో, కొడలి తల్లి గారి ఇంటివద్ద వెతుకగా ఆచూకీ దొరకలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసి చేస్తున్నారు.

## గంజాయి సేవిస్తున్న వ్యక్తుల అరెస్ట్

**హసన్ పర్తి,జనవరి-22(ప్రజాజ్యోతి):**



గంజాయి సేవిస్తున్న ఐదుగురు గురు వ్యక్తులను కాకతీయ యూనివర్సిటీ పోలీస్ లు బుధవారం అరెస్ట్ చేశారు. హన్మకొండ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన గాదె ఇజ్జె పాల్, బస్కుల భాస్కర్, మదాసి రాఘవ, లావుడ్య నవీన్, శిర్పాటి ఈశ్వర్ లు 5గురు కలిసి గుండ్ల సింగారం స్మశానవాటికలో గంజాయి సేవిస్తుండగా అరెస్ట్ చేసినట్లు సీఐ సుంకరి రవికుమార్ తెలిపారు.వారి వద్ద నుండి పోలీస్ లు 270 గ్రాముల గంజాయి స్వాధీనం సేసుకున్నారు.వారు ఇట్టి గంజాయిని మహారాష్ట్ర నాగపూర్ నుండి తీసుకుని వచ్చి గుండ్ల సింగారం నందు గంజాయి సేవిస్తున్నారని తెలిపారు.వారి వద్ద నుండి సెల్ ఫోన్లు, గంజాయిని సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రవికుమార్ తెలిపారు.

## మా పేర్లు ఎందుకు లేవు..? రైతుబంధు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**రైతుల ఆందోళన**

**భీమదేవరపల్లి జనవరి 22 ప్రజా జ్యోతి:** చంటయ్య పల్లి, ధర్మారం, గట్ల నర్సింగాపూర్, కొత్తపల్లి, మాణిక్యాపూర్, ముల్కనూర్, రంగయ్య పల్లి, గ్రామాలలో గ్రామసభలు బుధవారం నిర్వహించారు. నాలుగు సంక్షేమ పథకాల ఎంపిక కోసం నిర్వహించిన గ్రామసభలకు మొదటి రోజు నుండే గ్రామస్తుల నుంచి నిరసనలు మొదలయ్యాయి. కొత్తపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ జాబితాలో మా పేర్లు ఎందుకు రాలేదంటూ పలువురు దరఖాస్తుదారులు గ్రామసభల్లో ఆందోళన చేపట్టారు.పేర్లు లేనివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్న అధికారులతో పలువురు గ్రామస్తులు వాగ్వాదానికి దిగడంతో. గ్రామసభలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అర్హులందరూ మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఎంపిక చేస్తామని ఎంపీడీవో వీరేశం ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశముందని తెలిపారు. గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అదేవిధంగా ముల్కనూర్లో జరిగిన గ్రామసభలో పలువురు రైతుబంధు 2 లక్షల పైన ఉన్న రుణమాఫీని ఎందుకు చేయలేదని ఆందోళన చేపట్టారు. అనంతరం అధికారుల జోక్యంతో గొడవలు లేకుండా దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా చంటయ్యపల్లి, గట్ల నర్సింగాపూర్ మాణిక్య పూర్ తదితర గ్రామాలలో గ్రామసభలు సజావుగా కొనసాగాయి . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు ప్రత్యేక అధికారులు పాల్గొని ప్రజల నుండి విన్నతులను స్వీకరించారు. చంటయ్యపల్లి గ్రామంలో క్లస్టర్ అధికారిని ఎంఈఓ సునీతా రాణి, సీనియర్ అసిస్టెంట్ చిమ్న నాయక్, ఏ ఏ ఓ సుమలత గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ ఉపాధి హామీ ఈసీ సుదర్శన్ టీ ఏ లావణ్య కారోబార్ బ్రహ్మచారి గ్రామ మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు ,కాంగ్రెస్ అధ్యక్షులు కంతుల నరేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

